
గడువులోగా అర్జీలు పరిష్కరించాల్సిందే

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రజల అర్జీలను నిర్ణీత గడువు లోగా పరిష్కరించాల్సిందే నని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. అర్జీల పరిష్కారానికి శ్రద్ధ చూపని అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఏపీ ఆర్‌ఏస్ విధానంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలుపై దృష్టి పెట్టాలన్నారు. పీజీఆర్ ఎస్‌కు 240 వినతులు రాగా, రెవెన్యూ క్లినిక్‌లో 110 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో జేసీ అభితోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎస్.ఎస్.కె.ఖాజావలి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని కొనసాగించాలని వినతి

పెదనందిపాడు మండలం గొరిజవోలుగుంటపాలెం గ్రామస్థులు నినాదాలు చేస్తూ..



గొరిజవోలుగుంటపాలెం గ్రామస్థుల నినాదాలు

లెంలో అందరికీ అందుబాటులో ప్రభుత్వ భవనంలో ఉన్న సచివాలయాన్ని ఆప్పిసేనిగుంట పాలెం తరలించరాదని పరిశాదని గ్రామస్థులు వి. జగదీశ్వరరెడ్డి, జి.రత్నకుమారి, వి.బాలమ్మ తదితరులు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. సచివాలయాన్ని ప్రస్తుతమున్న ప్రభుత్వ భవనంలోనే కొనసాగించాలని కోరుతున్నారు.

బడ్జెట్‌పై రైతులకు అభ్యర్థన : బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు 50 శాతం నిధులు కేటాయించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. అన్నదాత సుఖీభవ పథకానికి నిధులు తగ్గించడం, కౌలు రైతులకు ప్రస్తానం లేకపోవడం, వడ్డీ రాయితీ, ధరల స్థిరీకరణ నిధులకు తగిన కేటాయింపులు లేవని, ఉచిత పంట బీమా రద్దు, ప్రత్యక్ష విపత్తుల సహాయ నిధి లేదుతో రైతులను అభద్రతకు గురి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిన్ని తిరుపతయ్య, వై.వెంకటేశ్వరరావు, పి.వి.జగన్నాథం, కె. రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సౌకర్యాలు కల్పించండి: కార్మిక సంక్షేమ బోర్డులో గతంలో ఉన్న అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం, ఏపీబీయూసీ ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. గతంలోని కైయిట్‌కు నిధులు మంజూరు చేయాలని, ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏపీబీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.అరుణ్ కుమార్, ఎ.మాను మంతరావు, రావుల అంజిబాబు పాల్గొన్నారు.

కౌలురైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలి



కలెక్టరేట్‌కు వచ్చిన కౌలు రైతు సంఘం నాయకులు

కలల తీరం చేరువైన క్షణం

ఉత్సాహంగా ఎన్నారై వైద్య కళాశాల స్నాతకోత్సవం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: వైద్యులు కావాలన్న కల నెరవేరడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. వైద్య పట్టాలందుకున్న పిల్లల్ని చూసుకుని తల్లిదండ్రులు మురిసిపోయారు. మంగళగిరి ఎన్నారై ఆసుపత్రి ప్రాంగణంలో సోమవారం సాయంత్రం స్నాతకోత్సవం వేడుకగా జరిగింది. 2020- 26 బ్యాచ్‌కు చెందిన ఎంబీబీఎస్ పూర్తి చేసిన 193 మంది విద్యార్థినివిద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్స్ చైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ.. వైద్యులు ఏఐ వంటి ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. రోగులతో ఆప్యాయంగా మాట్లాడితే వారిలో మనోధైర్యం పెరుగుతుందన్నారు. దీని వల్ల త్వరగా కోలుకునే అవకాశం ఉందన్నారు. ఎన్నారై ఆసుపత్రి ఆప్ సైన్సెస్ అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన రావు, డీన్ డాక్టర్ వల్లి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అతిథుల చేతుల మీదుగా పట్టా అందుకుంటున్న విద్యార్థి

టూపర్‌గా నిలవడం ఆనందంగా ఉంది..



నా పేరు **అన్నవరపు కృష్ణప్రియ**. మాది గుంటూరు. కాలేజీలో అధ్యాపకుల ప్రోత్సాహంతో ఎంబీబీఎస్ పూర్తి చేశాను. వైద్య కోర్సులో టూపర్‌గా నిలవడం ఆనందంగా ఉంది. జనరల్ మెడిసిన్‌లో పీజీ చేయాలని ఉంది.

చిన్ననాటి ఆకాంక్ష నెరవేరింది..



నా పేరు **పామర్తి కీర్తిశ్రీ**. మాది విజయవాడ. 77.35 శాతం మార్కులతో గైనకాలజీ సబ్జెక్టులో సిల్వర్ మెడల్ వచ్చింది. డాక్టర్ అవ్వాలన్న నా చిన్ననాటి ఆకాంక్ష నెరవేరింది.

జనరల్ మెడిసిన్‌లో పీజీ చేస్తా..

నా పేరు **తుమ్మలపల్లి లక్ష్మీప్రసన్న**. మాది గుంటూరు. చిన్ననాటి నుంచి వైద్యురాలిని కావాలనేది నా కల. పట్టుదలతో చదివి జనరల్ మెడిసిన్ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించడం ఆనందంగా ఉంది. ఇదే సబ్జెక్టులో పీజీ చేస్తా.



భావన రామచంద్రరావు ఆదర్శనీయులు



చిత్రపటం వద్ద నివాళి అర్పించిన మంత్రి మనోహర్



నివాళి అర్పించిన ఎమ్మెల్యే ఆలపాటి తదితరులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పారిశ్రామిక వేత్తగా వందలాది మందికి ఉపాధిని కల్పించడంతో పాటు విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలిచిన భావన రామచంద్రరావు ఆదర్శనీయులని మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ కొనియాడారు. తెనాలి పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన రామచంద్రరావు సంతాప సభలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు భావన శ్రీనివాసరావు, గోపీచంద్, గోపీకృష్ణ తదితరులతో మాట్లాడారు. తమ సంతాపాన్ని తెలిపారు. రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, గాదె వెంకటేశ్వరరావు, ఉగ్గిరాల నీలాంచయ్య, దాసరి రాము, తోటకూర రమణారావు, పసుపులేటి మురళీకృష్ణ, బండారు రవికాంత్, హరి దాసు గౌరీశంకర్, ఖుద్దూస్, ఇస్తాయిల్ బేగ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, అధికారులు, ప్రజలు హాజరై నివాళులు అర్పించారు.

26 నుంచి మిర్చియార్డులో ఉచిత భోజన పథకం



శీతలగిడ్డంగిలో నిల్వ ఉంచిన సరకు అమ్ముకున్నారని ఛైర్మన్ అప్పారావుకు ఫిర్యాదు చేస్తున్న రైతులు

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చియార్డులో గురువారం నుంచి రైతులకు ఉచిత భోజన పథకం ప్రారంభించనున్నట్లు ఛైర్మన్ అప్పారావు వెల్లడించారు. మిర్చియార్డు అధికారులతో సోమవారం ఆయన సమావేశమై మాట్లాడారు. రైతులకు ఉచిత భోజన పథకం ఇప్పటి వరకు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఎవరు తక్కువ ధరకు టెండర్ కోట్ చేశారో వారికే లభ్యతకరం, భోజన పథకం అప్పగించాలన్నారు. నాణ్యతగా పెట్టకపోతే కాంట్రాక్ట్ రద్దు చేస్తామని సిబ్బందికి విధించాలని సూచించారు. రైతులకు కడుపునిండా నాణ్యమైన అల్పాహారం, భోజనాన్ని పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం నుంచి ఇది అమలు చేయాలన్నారు. డైనింగ్ హాలులో వసతులు మెరుగుపర్చాలన్నారు. జీగుంటలు గద్దాల జబ్బకు చెందిన కొందరు రైతులు ఛైర్మన్ అప్పారావును కలిసి మూడేళ్ల క్రితం తాము ఒక ఆశీర్వాదంలో మిర్చి బస్తాలు నిల్వ చేసుకున్నామని, మాకు తెలియకుండా 1148 మిర్చి బస్తాలను యాజమాన్యం మాయం చేసిందని, న్యాయం చేయాలని కోరారు. రైతుల మిర్చి బస్తాలను వారికి అప్పగించేలా యాజమానులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. పల్నాడు జిల్లా జలాలపురానికి చెందిన ఓరుగంటి సత్యనారాయణ కుమార్తె ప్రవేజి.. ఛైర్మన్‌ను కలిసి తన తండ్రి సత్యనారాయణ కమిషన్ ఏజెంట్‌కు 450 బస్తాలు విక్రయించారని, రూ.10 లక్షల ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆమె వాపోయారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ బీద్గుంటల మల్లిక, కార్యదర్శి చంద్రిక, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఛైర్మన్ అప్పారావును కలిసి అభినందనలు తెలిపారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.

బోనెట్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్ఫ్రా లింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

స్వాధీనత ప్రకటన

M/s శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడింది, ఎసెస్‌మెంట్ ప్రూఫ్-II చెన్నై, తేదీ 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు ప్రస్తుతం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పుచేయబడి) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు మార్చబడిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ బదర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 వద్ద మా రిజిస్టర్డ్ ఆఫీసును కలిగి, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు అధికిత వద్ద కూడా రిజిస్టర్డ్ ఉన్నాము.

కోనల్ కార్యాలయం చిరునామా : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్ఫ్రా లింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034 సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నవరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (నవరు రూల్స్)లోని రూల్ 8తో చదువబడే నవరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను మినహాయించుకుంటూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుని నవరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పత్రికలలోని వివరాలు గల ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఈ ద్వారా తెలియజేయడమేమనగా, ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఈ ద్వారా తెలియజేయడమేమనగా, ఋణగ్రహీతలు మొత్తమును చెల్లించడంలో విఫలమైనందున అధీకృత అధికారి అయిన వారు సంతకందారుని నవరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పత్రికలలోని వివరాలు గల